M. R. Ry.,

Reg. No. 2580.
సం॥రం చందా రు. 4-0-0 లు.



నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘపత్రమున

ప్రతి ఆదివారము ప్రకటింపబడును.

సంపుట... | సంచిక ౧౦

వ్యవసాయ క్షేత్రము.

వరిచేలకు ఎరువులు.

వివిధములైన ఎరువుల గుణములు.

దక్షిణ హిందూదేశములో వరి సాగుబడి చేయువిధము తక్కిన పైర్లవలె కాదు. కాబట్టి, అట్టి భూములకు ఎరువు వేయు పద్ధతులలోకూడ భేదములున్నవి.

వరి నాటుటకు ముందుగా దమ్ము చేయుటవల్ల, నేల బురదగాను, మెత్తగాను చేయబడును. సర్కారు శేరీలలో పరీక్ష చేయగా, పశువుల గెత్తము, చేపల ఎరువు, గానుగపిండి, పచ్చి ఆకు ఎరువు, మొదలైన యెరువులలో విశేషముగా అంగసంబంధమైన వస్తువులు వుండుటచేత యివి వరిపైరుకు తగినవని కనిపెట్టబడినవి. అంగసంబంధమైన (1) వస్తువులు విశేషముగాగల ఈ యెరువులు భూములలో కుళ్ళిపెంట అయి, దమ్ముచేయుటవల్ల కలుగు జిగటను విరిచివేయును.

మరియు, యీ భూములలో పైరు పెరుగు కాలమందంతటను నీర

వరి, ధాన్యపు జాతులలో చేరినది గనుక, బూడిద—క్షారముకన్న (5) భాస్వరము (4) విశేషముగా కోరును. దక్షిణ హిందుస్థానములోని భూములలో చాలామట్టుకు పైర్లకు కావలసినంత బూడిద క్షారమువున్నది. భాస్వరము మాత్రము తక్కువగా నుండుటవల్ల పైర్లకు కావలసినమట్టుకు దీనిని చేర్చవలెను. ముఖ్యముగా అవసరమైనచోట్ల తప్ప బూడిద క్షారపు ఎరువుల నుపయోగించుటవల్ల, పంటతగ్గిపోవు అపాయముకూడ కలదని పరీక్షలవల్ల కనిపెట్టబడియున్నది:—

ఉప్పు వాయువున్ను, భాస్వరమున్ను, విస్తారముగా అంగసంబంధమైన వస్తువులుగల ఎరువులున్ను, వరికి ముఖ్యమైనవని సంక్షేపముగా చెప్పవచ్చును. పరీక్ష చేసి అవసరమని కనిపెట్టబడినప్పుడు మాత్రము బూడిద క్షారముగల ఎరువులను వేయవలెను—పెట్లుప్పు మోస్తరు ఎరువులను యెన్నడును వేయకూడదు:—

వ్యయముకాదు. దీనిలో పౌను 1 టికి అణాకన్న హెచ్చుకాదు.

సామాన్యముగా చేపల ఎరువు, పశువుల గెత్తము, పచ్చి ఆకుఎరువు వీటితో భాస్వరము కలిగిన ఎరువుల నుపయోగించవలసిన అవసరము బహుతక్కువ. కాని, పచ్చి ఆకు ఎరువులతోనున్ను కొన్నిసమయములయందు గానుగపిండిలోనున్ను, భాస్వరముకల ఎరువులను చేర్చినపుడు యెక్కువ లాభము కలుగుచున్నది. ఇందుకు, ద్రావకంలో పూరవేసినట్టికాని, లేక పూరవేయనట్టికాని యెముకలపొడి వుపయోగించవచ్చును. ఎముకలపొడి మెట్టవ్యవసాయమునకు అనుకూలముకాదుగాని, మాగాణి భూములలో త్వరగా చివికి, శీఘ్రముగా పంటలకు ఆహారముగా ఉపయోగపడును.

(వ్యవసాయ శాఖా ప్రచుర ము)

పాలన ఉపేక్షించి
త.

గత 6 ఏండ్లుగా భూస్వామి డాక్టర్ మెనోంకే సంచారము గావించుచుండెను. కడకు అతడు ఆఫీసుతో దెలిపికొనుటకు సమ్మతమైనది.

జమీను దుర్భరస్థితి.

ఈస్వంతదారుని అశ్రద్ధవలనను, కాలమంతయు బహూకనుండుటచే కలిగిన శూన్యపాలనము చేతను జమీనుసంతతియు హృదయవిదారకమగు దుర్భర స్థితిలో ప్రవ్యప్రారంభమైనది. దాక్షిణ్య శూన్యమైన హింసాత్మకమైన పాలనము రైతులఒత్తి చేసినది. వ్యవసాయక్షేత్రములు ఫలశూన్యములై [...]లైనవి. ఇట్టి కర్షక ప్రజ తగిన వ్యవసాయ[...] [...]శక నిరంతర విఘ్నవాందోళనమునకు కార్య[...] [...]నది. ఇట్లు యీతినుకుబాటు అస్వల్ప[...] [...]శాంతిని, సాంఘిక జీవనమును భగ్నముగా [...]

[...]సిస్టు పాలనమునకు కేవల విరుద్ధము.

ఈదుస్థితి స్వంతదారుని స్వలాభమునకు, [...]లకు భంగముకలుగుటచేతను, ఆర్థిక [...]సంపత్తుకు నిరోధకారియై, వ్యవసాయాభివృద్ధినిగూర్చి దేశమునకేగాక, రైతుకుగూడ ఐశ్వర్యమునుగూర్చి నూతనాదర్శముల నూతనవిధానముల పాటించుచున్న ఫ్యాసిస్టుపాలనమునకు (ఇటలీలో యిప్పుడు అధికారమందున్న జాతీయవాదులకు నైవారాధకులగు సాంఘికవాదులపేరు ఫ్యాసిస్టులు. దీని నిర్మాతముసోలిని) ఇది కేవలము వ్యతిరేకమగుటచేతను మంచివ్యవసాయమును కాంక్షించిన రాజ్యాంగసూత్రములకు భిన్నమగుటచేతను, ప్రభుత్వమువారు క్రిందిప్రకటనమును గావించి జమీనును లోబరచుకొనిరి.

ప్రభుత్వధర్మము.

లాభదాయకమైన శాస్త్రీయ వ్యవసాయ విధానము ప్రవేశపెట్టుటకుపౌరధర్మమని ప్రతిఅంగుళపుభూమిని ప్రభుత్వముజాతీయ ఆస్తిగ జేయప్రయత్నించుచున్న[...]

[...]తికిపాత్రై శిలమైపోవుచున్న ఈజమీను[...]మై ప్రభుత్వముయొక్క భావమువహింపజాలదు. మరియు, మంచిపాలనముతో నభివృద్ధిప్రజకు భూస్వామికిగూడ లాభముకలుగును. గావున దేశముయొక్క ఆర్థికస్థితికంతటికి సంబంధించిన యీ జమీనువిషయమై ఊరకుండజాలదు.

ప్రభుత్వస్వాధీనము.

అందుచే పాలనవిధానమునకు సంబంధించిన 1865 సంవత్సరపు అక్టు 7-వ సూత్రానుగుణ్యముగను 1915 లో రాజశాసనముచే అంగీకరింపబడిన "కమ్యూనల్ అండ్ ప్రావిన్షియల్" అక్టుయొక్క 8-వ సూత్రానుగుణ్యముగను డాక్టర్ మ్యారిసో మెనోతీ గారి జమీనును ప్రభుత్వము స్వాధీనపరచుకొనుచున్నదని ప్రకటించినది.

ముసోలినీగారి కైర్యము.

ఈశాసనము 20 ఏండ్లుగా శాసనసృష్టి చేయుచుండినను ముసోలినికి ముందు ఏప్రభుత్వమునకుగాని శక్తియుక్తులు చాలినవిగావు.

మరికొన్ని జమీనులు.

ఇట్టే నరకపాలనమునకు పాలైయుండిన కొన్ని ఎస్టేటులు సిసిలీ [...] రాష్ట్రములందు ప్రభుత్వస్వాధీనమైనవి.

ఇట్టే స్వకీయ జాతిమైశ్వర్యమునకు సహాయకారులగు జమీనులు ప్రవర్తిల్లనిచో ప్రభుత్వము జోక్యము కలిగించుకొనును, అనగా వంశీయమైన హక్కుచే భూమిని సంపాదించినవారు ప్రజలభాగ్యముల చెడగొట్టుట హానికరమని తేలుచున్నది.

వేంకటగిరి సంస్థానోద్యోగుల దుబారాలు.

చేనికుంట గ్రామరైతుల దురవస్థ.

వెంకటగిరిసంస్థానం పుద్యోగస్థులనిరంకుశ చర్యలు, వారికుండు అధికారము[...] కొన్నిటిని మాత్రం వివరించ తలచుకొంటిని.

దివాన్‌జీ గారు.

వీరు గొప్పతీరమును, బత్తాలను నెలనెలకు తప్పకుండాతీసుకుంటారు. జీతములుమాత్రం కరీనము గావనూలు చేయవలసినదనియూ, వసూలుఅనుకున్నంతకునగ్గిన, ఆఆఫీసర్లను డిస్మిసుచేయుటనో, జుల్మానాలువిధించుటనో, తప్పు, తక్కినవిషయములువీరికిలెక్కలేదు. రైతుల బాగోగులు, జలవసతులకిసేసిలు మొదలగు రొట్టిపనులలోనైనా జోక్యముకలిగించుకొనక, తటస్థముగావుండువారు, వీరికి సంస్థానంవారు రొట్టి స్వతంత్రాధికారము యివ్వియుండలేదు. కాన, [...]లువరకు శ్రేష్ఠముగాపరిపాలించినవారిని కొందరుచెప్పుతారు, యింతియేల వీరియందు రైతులకు చాలాఅసంతృప్తియే. వీరు రైతుల యందు వుపేక్షవహించి కోర్టులకెక్కించి అబాధలగు యీరైతుల దుర్భర దారిద్ర్యమునకుచేసిన దంతయూ సర్వవిదితము. ఇప్పుడు వీరిస్థానే క్రొత్తగా దివాన్‌జీగారు యిదివరకు యీసంస్థానంలో యుండిపోయిన యింజనీయరుగారిని నియమించిరని విన్నాము. వీరికి యీసంస్థానములో సంగతులు కొద్ది అయినా తెలిసియుండవచ్చు.

యింజనీయరుగారి—పాలనాలోపము.

వీరిజీతములు, వీరి ఆఫీసువగయిరా ఖర[...] నెల 1-కి రు 1000 వెయ్యిరూపాయ[...] యున్నది. వీరు తిరు[...]

యిలాకాలో యింజనీయరుగావుండి యీసంస్థానమును అనుభవించినవారు వీరు అనేకస్థానంయిలాకా గ్రామాములచెర్వులకు గొప్పగొప్ప మరమ్మత్తులకు సిఫార్సుచేయుచూ మంచికేటుగో తయారుచేసి మంచిపేరు సంపాదించుకున్నారని ప్రసిద్ధి. అట్టి వీరు యీసంస్థానములో అడుగిడినదిమొదలు ఎంత దబ్బుప్రయత్నముచేసి కొన్ని చెర్వులు బలపరచినదిన్ని వీరిలెక్కలవల్లనే తేల్పకున్నది. యిప్పటికి వీరుచేసిన మరమ్మత్తులకట్లు చాలా అసంతృప్తికరముగా యుంటున్నవి.

కంట్రాక్టుదారులు దొరకరు.

రైతికముగా సంవత్సరము 1కి 1–2 చెర్వులకు రొష్టిమేట్లు చేసి పనిచేయు సంస్థానమువారికి యిష్టమున్ననూ, కోర్టులకెక్కకవల్లనూ, కాలానకు దబ్బుయివ్వకపోవుటవల్లనూ పనిచేయుటకు కంట్రాక్టరులుదొరకరు. అథవా గ్రామరైతులు లాభము లేకపోయినా నష్టముతోనైనా మన చెర్వులు మనము బాగుచేసుకోవలెనని ప్రయత్నపడినను, అప్పుతెచ్చి ముందుపనిజరిగించవలెను. ఆ తర్వాత 2-3 సంవత్సరములు గడచినవెనుక హుజూరు ఆఫీసర్లమొదలు జవాన్‌వరకు కట్నములు భూర్తిగాచెల్లించివేసినను, కొందరు ఆరైతులకిస్తులలోనో, డిక్రీబాకీలలోనే చెల్లుపెట్టుకొని శేషించిన చిల్లర [...]నైనాయుండే చేతిలోపెట్టుతారు. అందువల్ల యీ సంస్థానములో పనిచేయుటకు కంట్రాక్టు దారుదొరక్కడు. యీ యింజనీయ[...] పడిపోయిన చెర్వులనుగాని, మర[...] మైపోయియుండు చెర్వులనుగాని, మా[...] రొయిగము. మహారాజాగారు పరిపాలనాకా[...] భోత్తుగా మారిపోయినట్లు తోచుచున్నది. శ్రీశ్రీ కుమారరాజాగారు తాలూకాబోర్డు ప్రెసిడెంటుగాను, మద్రాసుశాసనసభలో ప్రజాప్రతినిధిగాను యుండుటవల్ల వారు మనకు యీ గౌరవములు చాలుననియో, రాజ్యపరిపాలనయందిష్టము లేకనో, తీరుబడిలేకనో వారుమా సంస్థానపాలనము చూడలేకయున్నారు.

రైతుల కోర్టుల కెక్కించుట.

[...]న్నగారు రైతులకష్టసుఖములు గుర్తెరిగి పరిపాలించువారనియో, [...]స్థానంయొక్క బడిని అభివృద్ధిచేస్తారనియో, మరి యేవుద్దేశ్యము చేతనో, రాజ్యపరిపాలనాభారము వీరితలపైబెట్టినట్లు తోచుచున్నది. వీరు నూతనపద్ధతులను యేర్పాటు చేయుచున్నారు. ముఖ్యంగా వారివెనుక కట్టి రైతులను కోర్టులకెక్కించినారు. లేనిపోని దావాలనుకల్పించి దావాలకు పంపుటట్లు ప్రోత్సహించుచున్నట్లు తోచుచున్నది. వీరలనోటుగోట్టి పాలించు సంస్థానమువారి ఆఫీసర్లకు జారీమాపినది. మంచిపెద్దరవిచారణయే యీసంస్థానములో లేకనేలేదు. కోర్టువ్యాజ్యములు మితిలేనివైనవి. రయి[...]లకయిష్టకల్పించినది. వీరు యింతటిసంస్థానమును [...]ంజనీయరు[...] [...]యరా. తనివుడల కో[...]

[...]టలో మాదుపు.



జమీందారీ రైతు.

25—5—1930

ఆదివారము.

జమీందారీలు.
[పరపతి] సంఘములు.

గ్రామములలోని రయితుల ఆర్థిక స్థితిని చక్కజేయుటకు కోఆపరేటివ్ క్రెడిట్ సొసయిటీలు చాలవరకు సాయపడుచున్నవి. కిస్తు వసూలు సమయములందును, వివాహము గృహనిర్మాణము మొదలగు అవసరము సమయములందును యీ పరపతిసంఘములు రైతులకు కావలసిన మొత్తములను తక్కువవడ్డీకి త్వరలోనే తీర్చవలసిన నిబంధనలతో యిచ్చి మార్వాడీలు, షావు[illegible] మగు వడ్డీలు వసూలుచేయు యితర బలవంతులబారినుండి బీదరయితుల నుద్ధరించుటకు తోడ్పడుచున్నవి.

రయితుల అజ్ఞానము వల్లను, గ్రామములందలి కక్షలు మొదలగు ఇతర కారణముల వల్లను, స్వలాభాపేక్షా పరులకు కొందరి కుతంత్రముల వల్లను, యీ పరపతిసంఘములవలన గలుగవలసిన సౌకర్యములలో చాల భాగము గ్రామములందలి సామా[illegible] రయితులు [illegible]లేదు. చాలగ్రామ[illegible] పతి సంఘముల పరిపాలన లోపభూయిష్టముగనున్నది.

ఇట్టి అసంతృప్తికరమగు పరిస్థితులలో సైతము యీ సంఘములవలన గ్రామస్థులు పొందు లాభములెన్నియో గలవు. చాల సందర్భములలో గ్రామ పేదరికము యీ సంఘముల మూలమున కొంతవరకు తగ్గినదని చెప్పవచ్చును. ఇంకను బాగుగా పనిచేసిన యెడల కొలది కాలములోనే వీనివలన గ్రామస్థుల కపారమగు సుఖము లొనగూడగలవు.

ప్రస్తుతము ఇట్టి పరపతి సంఘములు అన్నిగ్రామములలోను పనిచేయుటలేదు. కొన్నిగ్రామములలో అసలే లేవు. జమీందారీ గ్రామములలో యిట్టి పరపతి సంఘములు చాలతక్కువ. కొన్నిచోట్ల యిట్టి సంఘములు స్థాపించుటకు ప్రయత్నములు జరిగినవి. కొన్నికొలది కాలములోనే నష్టముతో వానిని మూసివేయవలసివచ్చినవి. ఇందుకు కారణములు చాల గలవు. అందులో ముఖ్యమైనదిది: పరపతి సంఘములలో అప్పునిచ్చుపద్ధతి యీ క్రిందిసిద్ధాంతముపై నాధారపడియున్నది. ఏకారణమునకై అప్పుకోరబడుచున్నదో ఆ కార్యము ముగిసినవెంటనే సాధ్యమైనంతత్వరలో ఆ ఋణము చెల్లింపబడవలయును. ఉదాహరణము. భూమికిస్తు కట్టుటకు రైతు అప్పుతీసుకొనుచున్నాడు. వహాసూలు అయి ధాన్యమును అమ్మిన వెంటనే రయితు తన బాకీని చెల్లించవలసియుండును. ఇట్లే రైతు అప్పులుతీర్చుకొనుటకు భూములను బాగుపరచుటకు తీసికొన్న అప్పు దీర్ఘ వాయిదాలమీద చెల్లింపబడుటకు అవకాశములు గలవు.

ఈ పద్ధతులతో నిర్వహింపబడుచున్న పరపతిసంఘములు జమీందారీ గ్రామములలో వృద్ధి పొందకుండుటకు ముఖ్యకారణము. ఆగ్రామస్థుల దారిద్ర్యము. రెండవది పైర్లుపండుటకు వర్షముపై మాత్రమే ఆధారపడియుండుట. నార్త్ డెల్టాలోని భూములెంతటిసారవంతముగలవైనను వర్షము సరిగా సకాలమునకు కురి[illegible]కుండుటచే ప్రతిసంవత్సరము పంటలు [illegible] దుస్సాధ్యమైనది. ప్రతిసంవ[illegible] పంటలు పండించుకొనజాలని రయితు వాయిదామేరకు తానుతెచ్చుకొన్న అప్పును చెల్లించజాలడుగదా. అప్పులు సరిగా చెల్లింపబడనియెడల పరపతిసంఘములు పనిచేయుటెట్లు వీలగును. ఒకవేళ ధైర్యమువహించి ఇంకొక సంవత్సరము అప్పులనిచ్చి చూతమని సాహసింతురనుకొందము. ఆ సంవత్సరము మటుకు వర్షములు సకాలమునకు బాగుగా కురియునని చెప్పజాలముకదా! ఇట్లు రెండు సంవత్సరములు గడచిన యెడల ఆ రయితులెట్లు బాకీల[illegible] చెల్లిం[illegible] పరపతి సంఘములెట్లు పనిచేయ[illegible] ఇందువలన ఋణగ్రస్తతను తగ్గిం[illegible] జమీందారీ గ్రామములలో ముఖ్య[illegible] వర్షముపై మాత్రమే ఆధారపడియు[illegible] చెరువులుగల గ్రామములలోగాని, నీటి[illegible] తులు సరిగా లేక, చెరువులు సరి[illegible] మరమ్మతులు చేయబడని, గ్రామ[illegible] పరపతి సంఘములను స్థాపించినంత [illegible]మున లాభముండబోదు. వీనిని స్థాపించుటకు మునుపు రయితులకుగల అప్పుతీర్చగల శక్తిని ఎక్కువచేయవలెను. అనగా నమ్మకమగు ఆదాయము కలుగు యేర్పాట్లను కల్పింపవలెను. అనగా డెల్టా గ్రామములందువలె సాధారణ పరిస్థితులలో పంటలు సరిగా పండుటకు కావలసిన సౌకర్యము లన్నియు ఏర్పాటుపరచబడవలయును. ఇందులకై మనము చేయవలసిన మొదటి ప్రయత్నము నీటివసతులు లేనిచోట కల్పించుట. ఉన్నచోట బాగుచేయుట. వర్షముమీదమాత్రమే ఆధారపడియుండు చోట్లలో అట్టినీరును వృధాపోకుండ నిలువచేయుటకు ఏర్పాట్లను గావించుట మొదలైనవి.

జలాధారములను బాగుచేయుట. సరియైన మరమ్మతులోనుంచుట. మొదలగునవి చేయవలసిన బాధ్యత జమీందారీపై గలదనుమాట వాస్తవమే. చాలమంది జమీందార్లు తాము రైతులవద్దనుండి వసూలుచేయు ద్రవ్యములో స్వల్పభాగమైనను పైపనులకు వినియోగించుటలేదనుమాట కూడ అంతకంటె నిశ్చయమే. వారట్లు జోక్యము కలిగించుకొని రయితులస్థితి బాగుచేయని సందర్భములలో రయితులు తామే సాధ్యమైనంతమట్టుకు అట్టి పనుల సాగించుటకు యెస్టేటు లాండ్ యాక్టునందు